# జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్ (MIG LAYOUT)


మడకశిర గ్రామం, మడకశిర మం॥, శ్రీ సత్యసాయి జిల్లా.

DT&CP APPROVED

TLP No. 21/2022/MIG/A

AP RERA

Reg. No. P12140093080




శ్రీ మహాలక్ష్మిశ్రీనివాసులు గారు

ఛైర్ పర్సన్

అహుడా, అనంతపురము.

వైస్-ఛైర్‌పర్సన్

అహుడా, అనంతపురము.



# జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్ (MIG LAYOUT)

మడకశిర గ్రామం, మడకశిర మం॥, శ్రీ సత్యసాయి జిల్లా.

AHUDA

## అనంతపురము - హిందూపురము పట్టణాభివృద్ధి సంస్థ (అహుడా)

శ్రీ సత్యసాయి జిల్లా, శ్రీ సత్యసాయి మం॥, మడకశిర రెవెన్యూగ్రామ పొలం నందు గల సర్వే నెంబర్లు : 653-1 మరియు 653-2 నందు గల 9.30 ఎకరముల విస్తీర్ణములలో జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్ (MIG LAYOUT) ఏర్పాటుచేయుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు G.O Ms No. 76 MA&UD (M) Department, Dated: 24-07-2021 మరియు ప్రభుత్వం మెమో నెం. 1654585/M2/2022 తేది : 14-10-2022 ప్రకారము మధ్య తరగతి ఆదాయ వర్గాల వారి సౌకర్యము కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు అనుమతి మంజూరు చేసినారు మరియు ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరి అథారిటి (AP-RERA) నందు రిజిస్టర్ కాబడినది. ఈ దిగువ తెల్పిన మౌళిక సదుపాయములతో విశాలమైన రోడ్లు మరియు ఆహ్లాదకరమైన వాతావరణములో లేఔట్‌ను ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ అయిన సూపరింటెండెంట్ ఇంజనీర్, పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్ అనంతపురము వారిచే నాణ్యతా ప్రమాణాలతో ఏర్పాటు చేయబడును.

- 60 అడుగుల తారు (బి.టి.) రోడ్లు
- 40 అడుగుల సిమెంట్ కాంక్రీట్ (సి.సి.) రోడ్లు
- కలర్ టైల్స్‌తో ఫూట్‌పాత్‌లు
- డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ మరియు ఇ.ఎల్.ఎస్.ఆర్. తో నీటి సరఫరా
- సీవెజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ (ఎస్.టి.పి.) తో భూగర్భ మురుగు కాలువ పైపులైన్లు
- తగిన విధముగా కరెంట్ సదుపాయములు
- వర్షపు నీటి కాలువలు
- వీధి దీపాలు
- పార్కులు మరియు బయలు స్థలములలో పచ్చదనాన్ని అభివృద్ధి చేయుట.

**డైరెక్టర్ ఆఫ్ టౌన్ & కంట్రీ ప్లానింగ్, మంగళగిరి, గుంటూరు జిల్లా వారిచే ఆమోదింపబడిన TLP No: 21/2022/MIG/A తేది : 19-11-2022 ప్రకారము**

| వ. నెం. | ప్లాటు కొలతలు (అడుగులలో) | ప్లాటు సైజు చ॥ గ॥లలో (సుమారు) | మొత్తము ప్లాటు (సైజు ప్రకారము) | దరఖాస్తుతో పాటు 10% ప్లాటు మొత్తం విలువలో చెల్లింపు రూ॥లలో | అగ్రిమెంట్‌కు ఒక (1) నెలల లోపు 30% ప్లాటు మొత్తం విలువలో చెల్లింపు రూ॥లలో | అగ్రిమెంట్‌కు ఆరు (6) నెలల లోపు 30% ప్లాటు మొత్తం విలువలో చెల్లింపు రూ॥లలో | అగ్రిమెంట్‌కు మిగిలిన మొత్తం పన్నెండు (12) నెలల లోపు 30% ప్లాటు మొత్తం విలువలో చెల్లింపు రూ॥లలో | ప్రభుత్వము నిర్ణయించిన చ. గజము ధర రూ॥ 4,699/-లుతో మొత్తం ప్లాటు విలువ రూ॥ లలో |
|---|---|---|---|---|---|---|---|---|
| 01 | 36.00X60.00 | 240.0 | 11 | 11,27,760/- | 1,12,776/- | 3,38,328/- | 3,38,328/- | 11,27,760/- |
| 02 | 36.00X50.00 | 200.0 | 24 | 9,39,800/- | 93,980/- | 2,81,940/- | 2,81,940/- | 9,39,800/- |
| 03 | 33.00X41.00 | 150.3 | 52 | 7,06,259.70/- | 70,625.97/- | 2,11,877.91/- | 2,11,877.91/- | 7,6,259.70/- |
| 04 | ఇతర సైజులు (un even) | | 36 | | | | | |
| | | మొత్తం ప్లాట్లు | 123 | | | | | |

## MIG LAYOUT నందు ప్లాట్లు కేటాయింపు చేయుటకు అర్హతలు

- ఒక కుటుంబమునకు ఒక ప్లాటు మాత్రమే.
- దరఖాస్తుదారుల వయసు 18 సంవత్సరములు నిండి వుండాలి.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో తప్పని సరిగా నివాసితులై వుండాలి.
- దరఖాస్తుదారుని ఆధార్ కార్డ్ మరియు చిరునామా చెల్లుబాటు అయి వుండాలి.

## దరఖాస్తు దారుల నగదు చెల్లింపు ప్రక్రియ

- ఆసక్తి కలిగిన దరఖాస్తుదారులు ఆన్‌లైన్ ద్వారా ప్రభుత్వము వారు రూపొందించిన వెబ్‌సైట్ https:/ /migapdtcp.ap.gov.in నందు సరైన వివరములు నమోదు చేసి ప్లాటు కేటగిరి మొత్తం విలువలో 10% రుసుము చెల్లించవలెను.
- నమోదు ప్రక్రియ తరువాత కంప్యూటర్ ద్వారా పారదర్శకంగా లాటరీ పద్ధతిలో దరఖాస్తుదారులకు ప్లాటు కేటాయించబడును.
- ప్లాటు కేటాయింపు జరగని దరఖాస్తుదారులకు వారు చెల్లించిన రుసుమును ఒక నెలలోపు వడ్డీ లేకుండా తిరిగి ఇవ్వబడును.
- దరఖాస్తుదారునిలకు ప్లాటు కేటాయించబడి, నిర్ణీత సమయములో అగ్రిమెంట్ చేసుకొనని యెడల ప్రాథమిక 10% డిపాజిట్‌ను జమచేసుకొనబడును మరియు ప్లాటు కేటాయింపు రద్దు చేసి తిరిగి ఇతర అర్హత కలిగిన దరఖాస్తుదారులకు కేటాయించబడును.



## దరఖాస్తుదారులకు కంప్యూటర్ ద్వారా పారదర్శకంగా లాటరీ పద్ధతిలో ప్లాటు కేటాయింపు తర్వాత నగదు చెల్లింపు ప్రక్రియ

దరఖాస్తుతో పాటు మొత్తం ప్లాటు విలువలో 10% చెల్లించిన తరువాత ప్లాటు కేటాయింపబడిన దరఖాస్తుదారులు అగ్రిమెంట్‌ను చేసుకొని తదుపరి వాయిదా పద్ధతిలో ఈ క్రింది విధముగా నగదును ఆన్‌లైన్‌లో జమ చేయవలెను.

- అగ్రిమెంట్ చేసుకొన్న తేది నుండి దరఖాస్తుదారులు ఒక (1) నెలలోపు ప్లాటు మొత్తం అమ్మకపు విలువలో 30% చెల్లించవలెను.
- అగ్రిమెంట్ చేసుకొన్న తేది నుండి దరఖాస్తుదారులు ఆరు (6) నెలలలోపు ప్లాటు మొత్తం అమ్మకపు విలువలో 30% చెల్లించవలెను.
- అగ్రిమెంట్ చేసుకొన్న తేది నుండి దరఖాస్తుదారులు పన్నెండు (12) నెలలలోపు ప్లాటు మొత్తం అమ్మకపు విలువలో మిగిలిన 30% చెల్లించవలెను (లేదా) రిజిస్ట్రేషన్ ఏది ముందు అయితే అది.అగ్రిమెంట్ చేసుకొన్న తేది నుండి దరఖాస్తుదారులు ఒక (1) నెలలోపు ప్లాటు మొత్తం అమ్మకపు విలువ 100% చెల్లించిన యెడల 5% రిబేటు ఇవ్వబడును.
- దరఖాస్తుదారులు ఆలస్యముగా చెల్లించిన యెడల ప్రతి స్టేజి నందు 0.5% శాతం ఒక నెలకు సామాన్య వడ్డీతో కలెక్షన్ చేయబడును.
- దరఖాస్తుదారులు సక్రమంగా మూడు (3) నెలల పైబడి నగదు ప్రతి స్టేజి నందు చెల్లించని యెడల అహుడా వారు సమీక్ష జరిపి వారి ప్లాటుకేటాయింపు రద్దు చేయబడును. దరఖాస్తుదారులు దరఖాస్తుతో పాటు చెల్లించిన 10% నకు అదనముగా 10% కలిపి మొత్తము 20% Forfeited (వదులుకొనవలెను) మరియు మిగిలిన మొత్తమును వడ్డీ లేకుండా తిరిగి దరఖాస్తుదారులకు చెల్లించబడును.